# సుజాత

## రాళ్లబండి సుందర సుదర్శనాచార్యులు



అయిదోమాసం దాటకముందే అత్తారింట్లో సీమంతంచేసి పుట్టింట్లోకూడా అదే విధంగా చేయవలసి ఉన్నందున డిసెంబరు నెలవలలో మావారితో సహా నన్నిక్కడికి తీసుకొచ్చారు మా అమ్మావాళ్లు.

సంపన్నమైన కుటుంబంలో నేను కోడలుగా ఉండడమూ, గెజిటెడ్ హోదాలో మావారు ఉద్యోగాన్ని పొందటమూ, నాకు మాతృత్వసౌభాగ్యం చేకూరబోవటమూ చూచి నన్నంతా అదృష్టవంతురాలుగా భావించేవారు. ధనమూ, గౌరవమూ, పేరూ ప్రఖ్యాతీ అన్నీ కల నాకూ కొరతలుంటాయనీ బాధలుంటాయనీ ఒక్కరికీ తెలియదు. ఉన్నతస్థితిగతులుగలనన్ను చూచి తన్మయులై భ్రమించి స్తుతించేవారికి నామనోగతి ఎలా బోధపడుతుంది?

నాచేతిలో మహారాణి యోగ ముందని అనేవారంతా, నా ముఖం చూచేసరికి ఆ అభిప్రాయపు విలువ ననుమానిస్తూ ఆలోచనలో పడేవారు; ఆ విషయంగూర్చి నన్ను అడగటానికి ప్రయత్నించి మరల వెనుదిరిగేవారు కూడా.

"సుజాత నిండుకుండలాంటి మనిషి; తొణకదు. ఐశ్వర్యగర్వముకానీ ఆడంబరము కానీ – ఆమెలో లేవు. జాలిగుండెగలది. దయాపూర్ణురాలు" అని చూచిన బంధువులూ, స్నేహితులూ అనే మాటలు వింటూంటే నాకు నిజంగా వారిపై జాలికలిగేది.

నాలో ఏదో తీరనిబాధ, అవ్యక్తమైన వ్యథ కనరాని గాయమై బాధిస్తున్నట్లు వారికేలా తెలుస్తుంది? చాటుమాటున, ఏకాంతంలో నన్ను నేనే నిందించుకొని విలపించటం మావారికే తెలియనపుడు ఇతరుల కింక సాధ్యమా!

నా జీవితమంతా నందనోద్యాన మనుకునేవారంతా జీవితంలో అత్యల్పవిషయాలలో, ఆశయాలలో విఫలులైనవారే నన్ను వారి పరిస్థితులతో పోల్చుకొని నా జీవితమంతా కల్పవృక్షపు నీడలో సాగుతున్నట్లుగా భావించటంలో వింతేమీ లేదు. కాని మనిషై పుట్టాక ప్రతి ఒక్కరి హృదయము ఎప్పుడో ఒకప్పుడు నిరాశానలపు ధూమాలతో నిండిపోతుందన్న విషయం నాకు ప్రత్యక్షానుభవంలోకి వచ్చింది.

ఒకటే మన మనుకున్నరీతిలో కావాలని



ప్రయత్నించేటప్పుడు దానికి ప్రతిబంధకాలుగా దైవము కల్పించేవి కొన్ని కాగా మనం ఇట మనమే కల్పించుకొనే అడ్డంకులుకూడా ఉంటాయి; ఎన్నో దినాలు గడిచేంతవరకు మనమలాంటి ఆఘాతము కల్పించుకున్నట్లు తెలుసుకోలేము కూడ. తెల్సుకొని కారణాలు వెదకి ఊరట పొందాలని చూస్తాము. కానీ జరగవలసిన హాని అదివరకే ప్రళయమై ఉంటుంది కాబట్టి తత్ఫలితం మాత్రమే మన అనుభవంలో ఉండిపోతుంది.

యౌవ్వనమెంత మధురమైందో అంత విచిత్రమైందికూడ. జీవనమాధురిలో ఏవో దివ్యవీణానాదాలూ, ఉత్సాహాలూ, ఉద్రేకాలూ నూతనానుభవాలై హృదయాన్ని అఖండగౌతమీ వేగంతో ఉరకలు వేయించే ఆ దినాలెంత బాధావిరహితమైనవో, ఉల్లాసపూరితమైనవో అంత ప్రమాదసంజనకాలు కూడ.

యౌవ్వనంలో సాధించే విజయాలవల్ల పొందే ఆనందంపై ఏదో మమతను పెంచుకోజూస్తాం. ఆ మమత శాట్యానికి పిలిచే మంజీరముల మంజులస్వనంలా మనల్ని మాయచేసి, మార్చివేసి, వివేకవిహీనులుగా కూడా చేస్తుందని అనుభవపూర్ణంగా చెప్తున్నాను. నా బాధకంతా అదే కారణం. ఆ విషయం నాకిప్పుడిప్పుడే అర్థమౌతోంది. దురాభిమానమూ, దురహంకారమూ నాలో ఏ దుర్ముహూర్తాన ప్రవేశించాయో నాకు తెలియదుకానీ వాటి ప్రభావంవల్ల నా జీవితానందంలో ఏదో వెలితి ఏర్పడిందని మాత్రం తెలుసుకున్నాను.

దౌర్బల్యంవల్ల మనోరథసిద్ధిని దూరం చేసుకున్న నాకు మిగిలింది పశ్చాత్తాపంతో కూడిన దిగులుమాత్రమే. ఎన్ని దినాలనుంచో ఆ బాధ నాలో గడ్డకట్టుకొనిపోయింది. పూర్వజన్మలలో భగవంతుడు నాకిచ్చిన శాపాలన్నీ నాకీ జన్మలో సంక్రమించాయేమో కాని ఆ బాధ నాలో తొలగిపోకుండా ఉంది. ఏ క్షణంలోనైనా అది నా హృదయాన్ని చీల్చేయవచ్చు.

అసలు విషయమేమిటో చెప్పకుండానే అర్థంకాని మాటలతో నా హృదయంలోని ఆందోళనతో మిమ్మల్ని తికమకపరుస్తున్నానని నాకు తెల్సు.

శ్రీనివాస్ - లేదా శీనూ అంటారు- నాకు బాల్యస్నేహితుడు. మాకేదో దూరపుబంధుత్వముందని అంటారుకాని నాకు మాత్రం అతడు విడరాని నేస్తము. మా ఇద్దరి చదువు మా ఊరిస్కూల్లో నిరాటంకంగా సాగింది మా స్నేహంవలెనే.

ఏ విషయంలోనైనాసరే మా ఇద్దరి భావాలు గంగాయమునలవలె సంగమించి ఏకరూపాన్ని పొందేవి.

శీనూ నా స్నేహానికిచ్చినంత ప్రాధాన్యం తన ఈడు కుర్రాళ్లకివ్వకపోవటంతో ఉడికిపోయి కొందరు "అవును లేరా! నీకు ఆడపిల్లల సావాసము గుబించినటున్నా 'ఫ్రెండ్షిప్' జనికి రుచిస్తుందిలే" అని హేళనచేస్తే వారిని గీటునబుచ్చి 'పోరా కుంకల్లారా' అని శీను అనటం నాకెంతో ఆనందాన్నిచ్చేది. శీనుతో నా సాహచర్యాన్ని చూచి నా జతి అమ్మాయిలు కుమిలిపోవటం నాకు బాగా తెల్సు.

మా జీవితాలా విధంగా 'మామిడిచెట్టూ మాధవీలత'లా అల్లుకుపోయాయి. పండుగలూ-ఉత్సవాలూ - తిరనాలలు మమ్మల్ని మరింత సన్నిహితం చేశాయనవచ్చు

దసరాపండుగలప్పుడు మా ఇంట్లో శాసరదాకోసం బొమ్మలకొలువు పెట్టించేవారు. పెట్టెలలోనుండి బొమ్మలు తీసివ్వటమే నావంతు; వాటిని అందంగా ఆకర్షణీయంగా అమర్చటం శీనువంతు. పేరటాళ్లే పోయాక మా శీనుకూడా 'సెనగలూ' కజ్జికాయలూ తీసుకు పోవాడు.

భాద్రపదమాసంలో శీనూవాళ్ళ విరజాజి విరగబూసేది. పూలన్నీ కోసి నాకిస్తే నేను వంకీజడ అలంకరించుకొని శీను మెప్పుకోసం తపించిపోయేదాన్ని.

కార్తీకమాసంలో వనభోజనాలకుపోవటం మా ఊరిలో అలవాటు. అక్కడ 'కొమ్మఉయ్యాల'కట్టించి శీను నన్నూపేవాడు పాడుతూ.

ఎంకిపూగెను కొమ్మవుయ్యాలా! చంద్ర
వంక పూగెను బొమ్మవుయ్యాలా!
ఏటిపై కొమ్మనూ
యెలయెంకి అమరించె
నీటి బొమ్మవుయాల
నెలవంత వెలయించె...

అని శీనుపాట పాడితే పరవశించిపోయేదాన్ని. నాకిప్పటికీ గుర్తే. మార్గశిరమాసంలో దేవునికడపలో జరిగే ఉత్సవాలకు మా వీధిలో రోజూ ఎవరిదో ఒక ఉభయముండేది. ఒకరోజు ఆవరసలో మా ఉభయం కూడా వచ్చేది.

నేను ముందుగా వెళ్ళి పూలమాలఉన్న బండ్లో ఎక్కి శీనూను నా ప్రక్క నేసలందాచేదాన్ని. ఒకసారి మా ఉభయంరోజు శీను పుట్టినరోజుకూడా రావడం జరిగింది. అన్నిబళ్ళకంటే ముందు పూలమాలబండి పోవాలి కాబట్టి శీను తలకుపోసుకొని వచ్చేదాకా ఆపమని హఠంచేసేదాన్ని.

దేముడికై కొబ్బరికాయ, పూలు శీను తేగా వాటిని గర్భగుడిలోకి నేనే మోసుకుపోయి ఇచ్చేదాన్ని. పూజయ్యాక నాకు ప్రసాదమూ, శీనుకు, పూలూ ఇచ్చేవాడు ఆచార్యులు. అవి తీసి శీను నాకిచ్చేవాడు.

ఈవిధంగా సుమసౌరభిసామ్యంలో సాగిపోయిన మా స్నేహము కాలేజిలో అడుగుపెట్టేంతర్వాత పెరగడానికిబదులు తరగడం ప్రారంభించింది.

శీను కాలేజిలో చేరాక ఒక నెలరోజుల్లోనే ఆ వాతావరణానికి సర్దుకుపోయిన వానికిమల్లే ప్రవర్తించేవాడు. నాకదంతా కొత్తగా ఉండేది. పైగా బోలెడుపుస్తకాలు చూచేసరికి గుండెంగిలిపోయింది.

శీను అస్తమానం తెలుగూ, ఇంగ్లీషూ నవలలూ, జీవితచరిత్రలూ చదవటం ప్రారంభించాడు. ఎన్నికలలో సహాయకార్యదర్శి పదవికి పోటీచేసి నెగ్గాడు. క్లాసులో అల్లరి ముఠాతో చేరినట్లుగా వారి బెంచీలలో వెనుక వరుసలో కూర్చుని ప్రతీలెక్చరర్‌తో ఏదో ఒక వాదన వేసుకునేవాడు. చర్చలూ, పోటీలూ, మాక్‌పార్లమెంటులు వగైరాలన్నీ అతనిసొత్తుగా చేసుకుపోయేవాడు. ఇంతలో కొంత కవిత్వపుపిచ్చికూడ అతనిని పట్టుకుంది. కథలూ, నాటికలూ వ్రాసేవాడు.

తానుపడే ఉబలాటమే కాకుండా నన్నూ ఆ 'గొచ్చు'లోకి దింపటానికి ప్రయత్నించేవాడు.

పాఠాలనుగూర్చి నేనేంచెప్పినా "ఆ నీదంతా పాతపురాణంలే! అవి పెన్నలో ఊడ్చిపెట్టాలి" అని అనేవాడు. లెక్చరర్లెవ్వరినైనా మెచ్చుకుంటే "ఆ వాడి మొహం!" అనేవాడు.

"లైబ్రరీటికెట్లు ఇంకొ నాలుగునాకిస్తే నేనూ బాగానే పాఠంచెప్పగలను" అని అనేవాడు. తెలుగులో చలంవీ, విశ్వనాథవారివీ, బాపిరాజువీ, గురజాడవీ రచనలు చదువుకునేవాడు. ఆ రోజుల్లో నాకు ఇప్పుడున్నంత అభిమానం తెలుగుపైఉంటే ఆవిధంగా చేసి ఉండేదాన్నే. అస్తమానం 'క్లాసు వర్కు'లో లీనమయ్యే నన్నుచూచి 'బుక్ వర్మ్' అనేవాడు. అతడీవిధంగా నన్ను చిన్నబుచ్చటం దేనివల్లో అని అనుమానపడేదాన్ని; బహుశా శీను మారిపోతూండవచ్చు. అయినా ఈ విషయం పూర్తిగా కనిపెట్టాలన్న ఉబలాటంతో శీనూ చెప్పేమాటల్లో ఒక్కటీ వినేదాన్నే కాదు. పైగా, అతనికి కోపంవచ్చేవిధంగా ప్రయత్నించేదాన్ని. మేమిద్దరం కలిసినపుడల్లా, అధికంగా అతన్నే మాట్లాడేటట్లు చేసేదాన్ని. నామౌనాన్ని సహించలేక శీను నన్ను మరింత కదిలించేవాడు.

మాకు అప్పుడప్పుడు కొన్నికొన్ని విషయాలమీద వాదనలు జరుగుతుండేవి. వాదన బాగా సాగాక నేను చప్పున వాదన ఉపసంహరించుకొని 'గెలుపు' శీనుకే ఇచ్చేయటం శీనుకు నిప్పుపై ఉప్పు చల్లినట్లయ్యేది. దాంతో అతడు "ఇప్పట్లో ఈ మొద్దుబుద్ధికి పదును పెట్టటం కష్ట"మని ఈసడించేవాడు.

అప్పట్లో అతని ఆశయాలన్నీ గాలిమేడలనీ, అతని ప్రయత్నాలన్నీ ఏటికెదురీతలనీ, అతని కలలన్నీ గగనకుసుమాలనీ నేనువాదించేదాన్ని. దాంతో అతడు ఉగ్రకోపంతోలేచి "ఆ ఇదంతా సిరిగలవారికుండేజబ్బే" అని నా ఆగర్భశ్రీమంతస్థితిని దుయ్యబట్టేవాడు. అవును, శీను సంపదలలో మాతో సరిపోడు. ఏదో నాలెకరాలు మాగాణిమాత్రం వారికుండేది. నాన్నతోకూడా శీనే ఆపొలాన్ని

# సుజాత

బాగాపండించి లాభంగడించి చదువుకుతగిన ధనం గడించేవాడు. అతడీలా అనేసరికి ధనాభావంవల్ల అతడు ఆవిధంగా అంటున్నాడని నన్ను నేనే మనసులో తృప్తిపఱచుకొనేదాన్ని.

రోజులు గడిచేకొద్ది మా స్నేహంలో సారస్యంకంటే పౌరుషమూ, పటుదలా పెరగసాగాయి. బహుశా పట్టుదలలో నేనే రెండాకులెక్కువేమో.

క్రమంగా నాకెందుకో శీనంటే విరక్తి ఏర్పడసాగింది. నాతో మాట్లాడాలని అతడొస్తే తప్పించుకు తిరిగేదాన్ని. మావాళ్లు నామీద చాలనిర్బంధాలుంచినట్లు తోపింపజేస్తూ—నిజంగా నాకల్లాంటిదేమీ లేకున్నా—అతని 'కంపెనీ' గిట్టనిదానిలా మసిలేదాన్ని. శీనూ ఇది గమనించి మా ఇంటివేపురావటం మానేశాడు. ఏవిధమైన తీవ్రఅభిప్రాయభేదం కానీ, పోట్లాటకాని లేకున్నా మా ఇద్దరికీ ఏదో ప్రచ్ఛన్నశత్రుత్వమేర్పడసాగింది. నాకోసం అతడు బాగా పరితపించాలనుకునేదాన్ని.

కాలేజిచదువులో పూర్తిగా లీనమైనదానిలా నేనూ, "నా మనసుకు వచ్చినవన్నీ నేను చేసుకుంటే నీకేం" అన్నట్లు శీనూ, ప్రవర్తించటం జరిగింది.

సెలవలు అయిపోయే సమయానికి మా రిజల్ట్సు వచ్చాయి.

నేను ఫస్టుక్లాసులో ఉత్తీర్ణురాలిని అయ్యాను. శీను గ్రూపులో తప్పిపోయాడు.

అభినందించటానికి మా ఇంటికి వచ్చిన నా స్నేహితులంతా మా ఫలితాలు చూచి ఆశ్చర్యపడ్డారు. 'శీను ఎలా తప్పాడబ్బా' అని ఒకరు, 'చాలతెలివైనవాడేనే' అని ఇంకొకరు, అయినా అతని ప్రతిభకీలాంటి పరీక్షలు సరియైనకొలవని ఇంకొకరు అనేసరికి ప్రథమశ్రేణిలో కృతార్థురాలనైన నాకు నాఫలితం "విలువలేనిదా!" అని అనిపించింది. నా విజయంపై అతి పవిత్రమైన గౌరవం ఏర్పడడంవల్లో విజయాతిశయంవల్లనో తప్పిపోయిన శీనును వారంతగా మెచ్చుకోవటం సహించలేక "ఆఁ. శీనుమాట చెప్పకండి నాముందు. పిచ్చిపిచ్చిబొమ్మలూ, కథలూ వ్రాయటమూ పరీక్షలంటే? అయినా శీనుకు మతీతానే తెలివిగలవాడినన్నగర్వం పనికిరాదు. అందుకే శాస్తి జరిగింది" అని అన్నాను హేళనతో. ఇంతలో నాకెదురుగా శీనుకూడా రావటం జరిగింది. 'తొందరపడ్డానేమో' అని మస్తిష్కంలో మారుభావం కల్గింది. ఆనందాతిరేకంలో హర్షోద్రేకంలో అనాలోచితంగా నే వచ్చాయామాటలు. ఇంతలో శీను 'హార్టీ కంగ్రాచులేషన్సు' అని అభినందించాడు. తప్పు చేశానన్న భావంవల్ల అతని వాక్యాలకు ప్రతిగా కృతజ్ఞత తెలియజేయలేకపోయాను; కనీసం చిరునవ్వు కూడ నా పెదవులపై లేకపోవటం శీను మనసుకు బాధ కల్గించి ఉంటుంది.

నన్నుపై చదువులకు పంపుతారనుకున్న ఆశ మానాన్న నెరవేరనీయలేదు. ఒక్కగానొక్కతెనీ కావటంచేత ముద్దు మురిపెం చూడదలచుకొన్నట్లూ వివాహం చేయనున్నట్లు తెలియజేశారు. శీనుతో నా స్నేహం గమనించిన మానాన్న ఆరోజే "తప్పితే తప్పాడు. బుద్ధిమంతుడు. నీ కిష్టమేనా" అని నన్ను అంగీకారం తెల్పమన్నప్పుడు, నాకు క్షణకాలం హృదయం పని చేయటం ఆగిపోయింది. వంట ఇంట్లోనుండి మా అమ్మ సైగలు చేసి పెదవి విరవటం గమనించాను. ఎమ్. ఎస్. ఎమ్. బండి అధిరోహింపనున్న శీనుకూ నాకూ పొత్తు కుదరదనుకొని ముఖంతో అసమ్మతి సూచించటం జరిగిపోయింది. ఆమాట అన్నానేకాని శీనును మరచిపోలేదు. నాకు తగిన సంబంధంకోసం ఆరోజునుండే మానాన్నగారు ప్రయత్నించసాగారు.

ఇంటర్ పూర్తిచేసి బియ్యేలో చేరి శీను ఫైనలియరులోకి వచ్చేసరికి ఊరంతా అతని పేరే. కాలేజియూనియన్ స్పీకర్ అతడే. ఎన్. సి. సి. లో ఎన్నో గౌరవాలు పొందాడు. ఆంగ్ల వక్తృత్వపు పోటిలో 'ఆకాశవాణి' అతనినే ప్రథముడుగా నిర్ణయించింది. ఆప్రసారం విన్నంత సేపూ నాలో ఎన్నో కిలికించితాలు.

నిజంగా శీను చాల మారినట్లుగా తోచేవాడు. అప్పుడప్పుడు థియేటర్లలో అక్కడా ఇక్కడా నాకు కన్పించేవాడు.

ఇనస్పెక్టరు: ఫోర్-టు-నైన్!

కానిస్టేబులు: యస్ సార్! (వస్తాడు.)

ఇనస్పెక్టరు: నెంబర్ టు-టు బైండులోని రిపోర్టు ఇచ్చావుటోయ్?

కానిస్టేబులు: (పరాకుగా) చిన్నబ్బాయిగారికిచ్చానండీ.

ఇనస్పెక్టరు; (విసుగుతో) ఏమిటోయ్ అది?

కానిస్టేబులు: కూరలు సార్.

—బి. హెచ్. కె. రావు (కామనపూడి)

ఊహించటాని మాధుర్య మరనిలో వికసించి నటుండేది. అతనితో మాట్లాడి మా పాత స్నేహాన్ని వర్ధిల్ల జేసుకోవాలని ఉండేది.

కనిపించినప్పుడతని కళ్లల్లోకి సూటిగా చూడబోయేసరికి అతడు ముఖం త్రిప్పుకునే వాడు. అతను పలకరిస్తే ఏం చెప్పాలో ఊహించుకుంటూ పులకితగాత్రనై పోయే నన్ను చూచి అతడు ఏ భావవికారమూ లేకుండా దూర దూరంగా తొలగిపోయే వాడు.


ఒకసారి అతనికి 'ఫ్లూ' జ్వరం తగిలిందని తెలిసి వారింటికి వెళ్లాను. శీను బహుశా తనకు పరిచర్యలు చేయించుకోటానికి నన్ను ఉండమంటే ఉందామనికూడా నిర్ణయించుకొనే వెళ్లాను. శీను తల్లి ఆప్యాయంగా పలకరించి అతని మంచందగ్గరకు తీసుకుపోయి "కాఫీ తీసుకువస్తా ఉండు" అని చెప్పి లోనికి వెళ్లింది.

ఎలాగ మాట్లాడటం. నాకు ఎంతో మాట్లాడాలని ఉన్నా అవి ఎందుకో బయటికి రాలేక నాలోని సిగ్గు నాశ్రయించాయి. ఎంతో ప్రయత్నంతో "శీ..నూ.."అన్నాను.

నన్ను చూచి నాతో మాట్లాడితే పాపమన్నట్లు నిర్లక్ష్యంగా చూచి శీను అటు తిరిగి పడుకున్నాడు. హిమాలయ శిఖరాల నుండి నన్నెవ్వరో త్రోసివేసి నట్లయింది. నా మంచితనం నాలో నిలవలేకపోయింది. బాధలో, అవమానంలో నాలో మరల అభిమానం విజృంభించింది. అతని దీనస్థితికి జాలిచూపలేకపోయాను. అపుడు క్రోధం కన్నువిప్పగా ఐశ్వర్యగర్వంతో "ఏం ఇతనికీ నాకూ ఏమిటి స్నేహం! నా అంతస్థెక్కడ. ఇతనెక్కడ" అన్న భావం అంతరంగంలో రూపొందగా రూక్షవీక్షణాలతో అతన్ని చూచి అతనికి విన్పించేట్టుగా "ఛీ! బుద్ధిలేక వచ్చాను..." అని ఇంటికి బయలుదేరాను. 'సుజాతా' అని అతడు పిలిచిన పిలుపుకూడా విస్మరించి వచ్చాను.

పంతానికి పోయినకొద్దీ శీనును గూర్చిన ఆలోచనలే ఎక్కువ కాసాగేవి. అతణ్ని ఏలాగయినా పాదాక్రాంతుణ్ని చేసుకొని నామంచితనాన్ని అతని కవగతం చేయాలనుకొన్నాను. అతనియెడ నా హృదయంలో ఎంత ఆదరమూ, ఆప్యాయతా, ఇంకా ఏదో పవిత్రభావమూ ఉన్నాయో అతనికి తెలియజేయగల్గితే బాగుండునని వాంఛించేదాన్ని.

కొంతకాలం గడిచింది. శీను అక్కడక్కడా కన్పించేవాడు. నేను పలకరిస్తే వచ్చి మోకరిల్లడానికి సిద్ధమున్నట్లు అమృతవీక్షణాలు పరపేవాడు. కాని అతని పరోక్షంలో అతనిని గూర్చి ఎంత ఊహించేదాన్నో సమక్షంలో కొచ్చేసరికి నాలో సహజమైన ఖతి మాయమయ్యేది. ఇంకా బుద్ధి వచ్చేదాక మాట్లాడగూడదనుకొని రాజసం చూపేదాన్ని.



కాలంతోపాటే నేనూ!

ఫోటో: ఎస్. ఎస్. (మద్రాసు)

ఒకరోజు ఉదయం నిద్రలేచి మా దూరపు చుట్టాల నెవ్వరో హత్యచేసినట్లు రాత్రి కలగని ఉన్నందున కలతచెందిన మనసుతో మా క్లాసుమేటు వసంత ఇంటికి వెళ్లుతుండగా టవర్ క్లాక్ దగ్గరకొచ్చేసరికి విద్యార్థులక్కడ గుమికూడి ఏదో చెప్పుకూంటున్న మాటలు వినవచ్చాయి.

శీను ప్రవాద మునకులో నయ్యాడట. ఆస్పత్రిలో 'సర్జికల్ వార్డు'లో ఉన్నాడట. ఆక్రితంరోజు సాయంకాలం ధాన్యపు బండిలో వస్తోంటే బస్తామీదనుండి క్రిందపడ్డాడనీ చక్రాలు మీదుగా వెళ్లాయనీ చెప్పారు.

ఒక్క పరుగులో ఆస్పత్రికి చేరాను. వార్డులో కాళ్లులేనందున క్రింద పడుకోబెట్టిన శీనును చూడలేక స్తంభించిపోయాను.

ఎన్ని ఇంజక్షనులూ శీనూను పల్కరించలేకపోయాయి. "శీనూ...శీనూ" అని శోకపూరిత స్వరంతో పిలచాను.

పోస్టుమార్టం చేయబడ్డ శీను భౌతిక దేహం తీసుకెళ్లుతూంటే అతని పాదాలనంటి నమస్కరింపలేకపోయాను; నా హృదయంలో కన్నీటికుండలు బ్రద్దలయ్యాయి - నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. 'శీను చనిపోయాడా' అని. నామనసులో మాత్రం అతడు చనిపోలేదు. క్షమించమనడానికిప్పుడు శోకం ప్రతిబంధకమైంది. ఉప్పెనలా దిగులు నన్ను ముంచివేసింది.

నా పొరపాటు నాకు తెలిసివచ్చింది. కళాశాలజీవితంలో శీను పొందిన ఉత్సాహం నేను పొందలేక అతని ఉన్నతినీ పలుకుబడినీ ప్రతిభనూ అపార్థంచేసికొని దానినే నా విపరీతబుద్ధితో అల్పత్వంతో పలురకాలుగా వ్యాఖ్యానించుకొన్నాను. అతడు నాకు దూరమౌతున్నాడన్న భావంలో నా ప్రకృతులన్నీ నన్ను వేరొకవ్యక్తిగా మార్చివేశాయి.

అతని అంతరంగలో మరల యథాస్థానాన్ని ఆక్రమించాలన్న సంకల్పం నాకు కలిగేసరికి నానుండి శీను వేరు చేయబడ్డాడు. నన్ను నేనే నిందించుకోవటం ఆనాడే ప్రారంభించాను. దురభిమానపూరితమైంది నా స్నేహం; కనుకనే నాకీ దైవశాపం.

అమృతహృదయుడైన శీను మృతి నాలోని అహంకారాన్ని తనవెంట తీసుకుపోగా నాలో మిగిలినది పశ్చాత్తాపం మాత్రమే.

శీనుమీద నాకు నిజంగాకల్గిందికోపమేఅయి ఉంటే ఈనాడునాకు లభించిన భర్త, అతని స్థితి, పరువూ ప్రతిష్ఠలకు నేనింకా ధీమాగా, ఠీవిగా మసలుకోగలిగేదాన్ని. అతనిని ఉడికించటానికి తెచ్చిపెట్టుకొన్న కోపం అది కాబట్టి అతని మృతి నాకు తీరని లోపమైంది. హృదయమే పెన్నిధి; అలాంటిదానికంటే మించిన భోగభాగ్యాలీ ప్రపంచంలో నే లేవని గుర్తించిన నేను నా ప్రస్తుతస్థితి కేలా గర్వించగలను? నా దిగులునూ దీనతనూ చూచిన వారంతా నిరాడంబరతకూ, నిష్కల్మషతకూ నిదర్శనాలుగా ఊహించుకుంటే నేనేం చేయగలను. అశక్తురాలను. వారికి యథార్థం చెప్పలేను; లోననే ఇముడ్చుకోలేను.

ఆ శ్రావణమాసంలోనే నా పెళ్లికూడా జరిగిపోయింది. నా మాంద్యాన్ని సిగ్గుగా నా గుండెలోని శోకాన్ని అమాయకత్వంగా మావారు భావించేవారు.

ఎంతకాలం జరిగినా దుఃఖంమాత్రం నాలో మాసిపోయేదికాదు. మావారెంతో మంచివారు. నా వేడుకకై ఎంతో మనసిచ్చి ప్రవర్తించేవారు. అయినా వారు సమక్షంలో లేకుండా పోతే నా గుండెలో గుబులు బిగబోతుండేది.

ఈ మా దెబ్బ కాపాడుకోగల్గిన ఈ ప్రాణంతా ఇంక భరించలేనేమో ననిపిస్తోంది. ఈ సంఘటనతో నా హృదయకవాటాలు వేగంగా కొట్టుకోసాగాయి. నాలో అవ్యక్తమైనబాధ నా అబలత్వాన్ని నిరూపిస్తానని పంతానికి పోతున్నట్టుంది.

## సుజాత

నా ఆలోచన తీరకంగా ఇంకా ఎంత కాలం సాగుతాయి. మా వారుకూడా ప్రయాణానికి సిద్ధమై వచ్చారు. దేవునికడపలో దేవతాదర్శనం చేయకతప్పదు.

* * *

"సుజాతా! నీవింకా తెమలలేదేం" అన్నారు మా వారు.

"మీరు వెళ్లిరాకూడదూ..." ప్రశాంతంగా చెప్పాను నేను.




PSTP. 1-232 TL

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారు చేయబడినది.

"అబ్బో! ముదిరిపోయిందే దేవిగారి బద్ధకం. అయినా పుట్టింటిగడపే అలాంటిదిలే" నిష్ఠూరమాడారు మా వారు.

"అది కాదండీ! బద్ధకం కానే కాదు. ఈ మూడుమైళ్లూ వెళ్లి అక్కడ ప్రార్థించే దేవుడెక్కడలేడా?" ఎదురుప్రశ్న వేశాను.

"బలే! నాగరకతా బాగా నిండిపోయింది. ఇంకేం. రాణీగారికి..." చిరునవ్వు నవ్వుతూ అన్నారు.

"మీరలా అనుకోకండి". బ్రతిమాలుకున్నాను.

"మరయితే. కదలవేం మరి?" నిష్కర్షగా అన్నారు వారు.

"నే నెలాగు చెప్పగలను, అయినా ఇందుకోసంగా నే పోవాలా! ఈ ఆర్భాటమూ అదీ లేకుండా గుట్టుచప్పుడుగా మనిద్దరమే ఇంకోసారి పోతే సరిపోదూ..."

"ఓసి దొంగా. నీ తాపత్రయం అదా! మనకు తెలియనివిషయ మేముంది. ఒకవేళ మన పెద్దలలా మనల్ని పోనిచ్చినా ఈ ఊళ్లో ఆ విధంగా జంటగా పోయేవారిని వింతగా చూస్తారని నీకూ తెలుసుగదా!"

"ఆ విషయం కాదండి. మనిద్దరమే అంటే ఇంకెవ్వరూ రాకూడదని కాదు. నాకు ఆ పిల్లలగోల తలనొప్పిగా ఉంటుంది."

"చిన్నప్పటినుండి ఈ చిలక బంగారు పంజరంలో పెరిగింది. ఆ పిల్లల వేడుక నీకేం తెల్సు. వాళ్లి నొక్కసారి చూడు. ప్రతిఒక్కడూ పూలమాలబండ్లో నే కూచోవాలంటాడు."

"అ అదే ఈ చిలకకు ప్రాణసంకటం."

"ఏమన్నావు?"

"అవునండి. వాళ్లు కూసే కూతలూ చేసే అల్లరీ నా మనసుకు పడవు."

"ఇన్నాళ్లూ నాతో కాపురం చేసిన ఫలితమా ఇది. బ్రహ్మస్వరూపులే పిల్లలు. అసలు వాళ్ల చెంతనుంటే నే ఆకలిదప్పులు తోచవే. నీ కలా ఎందు కనిపిస్తుందో? నీదో వింత ప్రకృతి. నామట్టుకు నాకు ఆ ప్రపంచం దాటిపోయిందేనన్న దిగులే."

"పిల్లలు మంచివారు కారని కాదు. వారి మాటలు మనల్ని ఒక్కొక్కప్పుడు ఇరకాటంలో పెట్టాయి."

"ఏం మాటలవి?"

"అవి నేను వల్లించలేను."

"ఏమో! నీ వేం మాట్లాడుతున్నావో నీకే తెలియాలి."

"పోనిద్దురూ! ఆ ఆడాళ్లంతా నన్నెగతాళి చేస్తారు. 'ఇంకేం! మంచి గుమ్మడిపండులాంటివాని నివ్వమని ప్రార్థించూ...' అని ఇంకా. అవి విని నేను భరించలేను."

"ఇతరులమాట లేలాగున్నా నీ అంతవు నీవే ముందుగా ఏదో ఘనకార్యం సాధించినదానిలా భావిస్తున్నావే."

"నన్ను మీ రర్థం చేసుకోలేరు. నేను తిరపతికి రమ్మన్నా వస్తాకాని ఈ బండ్లో, అక్కడికిరాను."

"ఏం! టాక్సీ కావాలా?"

"అది కాదండీ. అక్కడి కొబ్బరిచెట్లూ, కోనేరూ, పిల్లకాలవలూ, పైర్లూ, మంటపాలూ చూచేసరికి నా మనసు నాలో ఉండదు."

"నాకూ అంతే సుజాతా! వర్డ్స్వర్త్ కవికి లభించిన ఆనందం నాకూ ఎలా లభిస్తుందా అన్న బాధ నాకూ వస్తుంది; అందుకే ఈ దృశ్యాలన్నీ క్యామెరాలోకి తీస్తాను."

"వద్దు. వాటి ప్రతిబింబాలింకా భీకరంగా ఉంటాయి నాకు. అవి నా సంతోషాన్నే దోపిడీ చేస్తాయండి. దయఉంచి నాకు విశ్రాంతి నివ్వండి."

"సుజాతా! నిన్నెలా అర్థం చేసుకోవాలో బోధపడటంలేదు. నీవు మాట్లాడేది నాతో నేనా? అసలు నీలోఉన్నది నీవేనా! నిజంగా నీవేనా! ఇంకెవరైనా ప్రవేశించారా?"

"ఆ! నా హృదయాన్ని మథించి మరో మాట పలికిస్తున్నా రెవరో."

నా మాటలోని అంతరార్థాన్నూహించుకొని ప్రణయపారవశ్యం పొందారు మావారు.

ఎలాగైతే నేం మా వారితో కలిసి బండిలో కూర్చున్నాను. బండి మామూలు వేగంతో వెళ్లిపోతోంది. దుకాణాలూ పసుపు ఫ్యాక్టరీ అన్నీ చకచకా దాటిపోతున్నాయి. నాలో గతవిషయస్మృతులే శకటచక్రాలై పరిభ్రమించ సాగాయి. కాని మావారు చూడటంవల్ల ఏలాగో వాటిని అణచుకోవాలని ప్రయత్నించ సాగాను. కాని కలిగిన గాయానికి పోటులేకుండా పోతుందా! నా కళ్లు చెమర్చటం మా వారు గమనించలేదు.

పరుగెత్తే గుర్రంతోపాటు బండి సాగిపోతూంటే వెనుకబడే రోడ్డును చూస్తూన్న మా వారిని గమనించాను. వారి ముఖంలో ఏవో నూతనానుభూతులు ఇంద్రధనుస్సులు కాసాగాయి.

బండి మొదట్లో మా నౌకరు గోవిందూ, ఆ తర్వాత మా చిన్నాన్న పిల్లలూ, ఆ తర్వాత నేనూ, నన్ను ఆనుకొని మావారు.

రోడ్డునే చూస్తూన్న మా వారు ప్రారంభించారు సంభాషణ.

"సుజాతా! దేవాలయానికెళ్లడం ఇది ఎన్నోసారియో!" అని. నేనేమీ బదులు చెప్పకుండా ఊరుకున్నాను. అలాగే చూస్తూ.

నిర్మలమైన ఆకాశం. దూరంగా కన్పించే ఊరూ. దానికంటే దూరంగా ఊరి కళాశాల.

"అదిగో కాలేజి" అన్నారొక్కసారి ఆనందంతో.

సకలకళాశ్రియమైనవి నా స్తంభాలు, నా

ఆఫీసుమానేజరుతో ఒక మిత్రుడు "ఏమండీ, మీరు ఎప్పుడూ పెళ్ళి అయిన వారినే మీ ఆఫీసులో ఉద్యోగులుగా నియమిస్తారెందుకు" అన్నాడు.

"బెదరింపులకు అలవాటుపడి ఉంటారని" అన్నాడు ఆ మేనేజరు.

సి. సుధాకర్ రావు (మహబూబ్ నగర్)

హరిద్రాకారం అజ్ఞానతిమిరాపహం, అని ప్రకటిస్తోందా అన్నట్లు వైదగ్ధ్యంతో వెలసిన ఆ విజ్ఞాననిలయం దర్శనీయ మయ్యేసరికి నా దృష్టి అంతర్గతం కాజొచ్చింది.

మావారు చెప్పుకుపోతున్నారు. వారు చదివిన రోజులలో కళాశాలాప్రవేశాలు, ఎన్నికలూ, అధ్యాపకులూ, వారి ప్రతిభలూ, పొరపాట్లూ.

తదేకంగా మావారి మాటలే ఆలకించ సాగాను. వారొక యోగిలా గంభీరంగా ఆ వైపే చూస్తూ ఏయే విషయాలు చెప్పారో కాని నాకు అన్నీ బుర్రకెక్కలేదు.

"బండి ఆపు". మావారు కేకవేసి అది ఆగగానే దిగారు. నా చేయి పట్టి 'దిగు' అన్నారు. నాకేదో వణుకు కల్గసాగింది.

అక్కడ ఒక రాతికట్టడం మాత్రం ఉంది. మావారు దాని చుట్టూ తిరిగి పరిశీలించారు.

"సుజాతా! ఇదేమిటో నీకు తెలుసా?" అన్నారు.

"దానిమీదే వ్రాశారుగా" అన్నాను.

"కాని విషయాలు వ్రాసిన దానిలోనే కాకుండా వ్రాయబడని దానిలోనూ ఉంటాయి". సజల నయనాలతో అన్నారు వారు.

"ఆ కాలేజీలో చదివే రోజులలో నేనూ మూర్తీ బియ్యేలో కలుసుకొన్నాం. మా పరిచయం బాగా అల్లుకుపోయాక ఫైనలియరులో మేం చేసిన సంఘ సేవకిది చిహ్నం. కాని యేం లాభం! చూచి ఆనందించాల్సిన అదృష్టం లేనివాడు వాడు."

"మీరు దీన్ని చూచి అలా విలపిస్తారేం?" మెల్లిగా అడిగాను.

"అవును సుజాతా! ఇది ఇస్తూంటే నాలో ఆనందానికి బదులు బాధ కలుగుతోంది." వారి ముఖంలో దీనత్వం కరడుగట్టసాగింది

"ఏం?" కుతూహలంగా ప్రశ్నించాను.

మావారు రెండు నిమిషాలు అలాగే మౌనంగా ఆ కట్టడాన్నే చూస్తూ చేతో దానిని నిమురుతూ ఉండిపోయారు. వారి మీద చాల జాలి కల్గింది. ఇంతలో వారన్నారు.

"సుజాతా! మేము ఎన్. సి. సి. లో క్యాడెట్లుగా ఉన్నప్పుడు మా కృషికి ఫలితంగా వెలిసింది ఇది. మా కృషి అని అనటమే తప్పు. మా కార్పొరల్ ఒకతనుండే వాడు. అతని చురుకుదనమూ, ఉత్సాహమూ, ప్రతిభ ఇవే ఆకారం దాల్చి ఈ రూపాన వెలిశాయి" అని దానిని చూడమన్నట్లు నావైపు చూచారు.

# సుజాత

"దీని నిక్కడ కట్టడం దేనికి. కాలేజిలో బావి కెదురుగా ఉన్న స్థలంలో కట్టివుంటే బాగుండేదేమో!" అలా ప్రశ్నించడం నాకెంతో ఊరట చిక్కించింది.

"ఊహూ! అల్లా చేయటానికి వీల్లేదు. ఇక్కడ నుండి వాటర్ వర్క్స్ దాకా ఉన్న 5 మైళ్ళ బాటను 10 రోజుల్లో నిర్మించాం మేము. కాబట్టి ఇక్కడే ఉండాలి" అన్నారు వారు.

"అలాగా" అన్నాను.

"అందుకోసమే మంత్రిగారు వచ్చినపుడు






దీనిని మా కృషికి చిహ్నంగా నిర్మింపజేసి ప్రారంభోత్సవం చేశారు...కానీ..."

"అపాకేం?" ఉత్సుకతతో అడిగాను.

"ఏమీ లేదు. ఇందుకోసం కృషి చేసిన వ్యక్తి, నా స్నేహితుడూ, మా 'లీడరూ' అయినా మూర్తి ఈ రోజుల్లో ఉంటే చూచి ఎంత ఆనందించి ఉండేవాడో!" మా వారి కంఠంలో శోకం గూడుకట్టసాగింది.

"ఏం! అతనిప్పుడెక్కడున్నాడు" అని అడిగాను.

"ఎక్కడున్నాడని శిలా చెప్పను సుజాతా. అతని రక్తంలో ప్రతీచుక్కా ఈ పనికే ధారపోశాడు. ఈ 'మాన్యుమెంటు' ప్రారంభోత్సవం రోజు ప్రమాదానికి గురియై చనిపోయాడు."

"పాపం! జీవితానికి నోచుకోని వాళ్లు ఈ లోకంలో ఎంతోమంది" అన్నానువారిని అనునయిస్తూ.

"అవును సుజాతా! వాడి తెలివితేటలెంత గొప్పవో, వాడెంతధీశాలియో, అంత మెత్తని గలవాడు. అల్లాంటివానికి దైవం తోడు రాలేకపోయాడే అని నా తపన. దీన్ని చూస్తూంటే నాకదే కల్గుతుంది. దేవాలయానికి వచ్చినప్పుడల్లా వాడే నా మనసులో మెగులుతాడు" అన్నారు దీనంగా.

దానిని చూస్తూవుండిపోయాను, నాకంటికదొక జీవసమాధిలాగా తోచింది. అదే వ్యక్తం చేశాను. "ఈ జీవసమాధి నిర్మించిన విషయమే నాకు తెలియదే" అన్నాను ఆశ్చర్యముతో.

"అవును. నాస్నేహితుడు దేహళీపురి శ్రీనివాసమూర్తి చనిపోయి మూడేళ్లు నిండాయి. ఆ ప్రారంభోత్సవం రోజేగా వాడు చనిపోయింది." విద్యుదాఘాతం పొందిన దానిలా అయిపోయాను. "శీను మావారిస్నేహితుడా!" నమ్మలేక హృదయం కొట్టుకొంది. ఆ రోజు ఆస్పత్రిలోఉన్న విద్యార్థులలో కాకిగుడ్డల వారుండినట్లే గుర్తు. నా కాళ్ల క్రింద ధరణి విచ్చుకోసాగినట్లు తోచి తలవంచుకొని బండిలోకి వెళ్లి కూర్చున్నాను.

దేవాలయం చేరేలోగా నేను పడిన ఆవేదనకు హద్దులులేవు. ఆ ఆవేదనలో శీనూ విషయం బహిర్గతం చేయమని హృదయం త్వరపెట్టింది. పరిణామాల నూహించుకొని కంపించిపోయాను.

ఎలాగో దేవాలయం చేరుకున్నాం. మావారు దారిలో ఏమీ జరగనట్లుగా ప్రశాంతంగా కన్పించారు. నాలోమాత్రం తీరని బాధ అగ్నిస్ఫులింగాలను వెదజల్ల సాగింది.

దేవుని చూస్తూన్నా నా ఎదుట "శీనే" సాక్షాత్కరించసాగాడు. ఆరాధనలో నాకు 'సమాధి' కుదరక సతమతమయిపోతూంటే మావారు—"సుజాతా! మనపాపాయికి శ్రీనివాసమూర్తి పేరే పెట్టామని మొక్కుదామా" అని అన్నారు.

నే నేమనగలను. నాలోని జీవశక్తులన్నిటిని కూడగట్టుకొని ప్రయత్న పూరితమయిన చిరునవ్వు కొంత గోపింపజేస్తూ "దేవుని కడప కావలనున్న జీవితగాథ లిక్కడెందుకండీ. తర్వాత ఆలోచిద్దాం" అన్నాను.

"ఏం! ఆ పేరు బాగుండదా?" నా అంగీకారం కోసం వారెంతో కుతూహలంతో చూచారు.

"ఒద్దు. నాబిడ్డను నే నాపేరుతో 'శీనూ' అని పిల్చుకోలేను" అన్నాను విలపిస్తూ...

"కారణం?" అమాయికంగా అడిగారు మావారు. నాలో రగిలే బాధతో పోటీచేస్తూ నంటూ హారతి తెచ్చాడు పూజారి. "అదిగో అటు చూడండి" అన్నాను. మావారు ప్రణామములతో అవనతశిరస్కులు కాగానే దేవునివైపొకసారి చూచాను—'కారణం చెప్పమన్నావా!' అని.

ఇందులో వివరాన్ని నేనే వ్యక్తం చేయలేక కదలలేని శిలలా ఉండిపోయానన్నట్లు కన్పించాడు భగవంతుడు. అతనిలో 'శీను' నవ్విన నవ్వే ద్యోతకమైంది. ఆ వెంకటరమణుని కొక్కసారి మనసార ధ్యానించి, 'భగవాన్ నీ దర్శనాని కిదే ఆఖరిసారి; ఇక రానే రానిక్కడికి నేను' అని మొక్కాను.

ఆలయంలో ఉమ్మదంగా ఉన్నందున అందరూ వెళ్ళినారని నన్ను 'రమ్మని' మావారు పిలిచేంతవరకు అల్లాగే ఉండిపోయాను 'నేను.' ★